జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 20 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 7


## బంగారం – రాగి గనుల అన్వేషణ లైసెన్స్ సాధించిన సింగరేణి



**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 19, ప్రజాజ్యోతి :** సింగరేణి కోల్ మైన్స్ లిమిటెడ్ తొలిసారిగా కీలక ఖనిజాల రంగంలో అడుగుపెట్టింది. కర్ణాటక రాష్ట్రం, దేవదుర్గ్ ప్రాంతంలోని బంగారం – రాగి గనుల అన్వేషణ లైసెన్స్ ను ఆన్ లైన్ వేలంలో సాధించింది. ఈ నెల 19న కేంద్ర గనుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో, సింగరేణి 37.75 శాతం రాయల్టీని కోట్ చేసి ఎల్–1 బిడ్డర్ గా నిలిచింది. ఈ లైసెన్స్ కింద రానున్న ఐదు ఏళ్లలో పూర్తి స్థాయి అన్వేషణ చేపట్టి నివేదికను సమర్పించనుంది. అనంతరం వాణిజ్య తవ్వకాల దిశగా చర్యలు తీసుకోనుంది. ఈ ప్రాజెక్టుకు రూ.90 కోట్ల వ్యయం అంచనా వేయగా, అందులో రూ.20కోట్లు కేంద్ర సబ్సిడీగా లభించనున్నాయి. గనుల తవ్వకాలు ప్రారంభమైన తర్వాత జీవితకాల రాయల్టీగా 37.75 శాతం సింగరేణికి లభ్యం కానుంది.



# వర్షాకాలం... పశువులకు వ్యాధుల కాలం..

2 లో..

- గొంతువాపు, జబ్బవాపులు వచ్చే అవకాశం
- పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- ఈగలు, దోమలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- పశు వైద్యుల సూచన

వర్షాకాలం వచ్చిందంటే మనుషులకే కాదు మూగజీవాలకు కూడా సీసనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నది సూక్ష్మజీవులు ఈగలు, దోమలు, కారణంగా మూగ జీవాలకు గొంతు వాపు, జబ్బ వాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది.పశువులు ఈ వ్యాధి బారిన పడినట్లు అయితే సకాలంలో పాడి రైతులు పశువులకు వైద్యం చేయించాలని పశువుల వైద్యులు చెబుతున్నారు .వర్షాలకు మొలిచే లేత గడ్డిని తిన్న పశువులు 15 నిమిషాలకే వ్యాధి బారిన పడతాయని వ్యాధి లక్షణాలు బయటపడతాయని వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స చేయనట్లయితే మూగ జీవాలు మృత్యువాత పడతాయని పశు వైద్యులు చెబుతున్నారు. సాధ్యమైనంతవరకు పశువులు లేత గడ్డి తినకుండా రైతులు చూడాలని సూచించారు.

● చర్ల, ప్రజాజ్యోతి



# ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఆయన మండల పరిధిలోని పినపాక పట్టీనగర్, ఉప్పుసాక, అంజనాపురం, మోరంపల్లిబంజర్ గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంతో పాటు పలు సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం అంజనాపురంలో రూ.12లక్షలతో నిర్మించతలపెట్టిన అంగన్వాడీ నూతన భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించి గ్రామంలో రూ.12లక్షలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 18 పంచాయతీల్లో సీసీ రోడ్లను ఏర్పాటు చేయించే బాధ్యత నాదని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు కృషి, సహకారం ఉంటుందన్నారు. అంతర్గతంగా ఉన్న రహదారులను సీసీ రోడ్లుగా మార్చి ప్రజల మౌలిక

మిగతా 2 లో...

# రోడ్డు మధ్యలో గుంత పొంచి ఉన్న ప్రమాదం

## గుంత... మరమ్మత్తులు ఎప్పుడంటా..?



**టేకులపల్లి, ఆగస్టు19, ప్రజాజ్యోతి:** నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో రోడ్డు మధ్యలో గుంత ప్రమాదకరంగా పొంచి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. టేకులపల్లి బోడు రోడు సెంటర్లో గత కొన్ని నెలలుగా గుంత ప్రమాదకరంగా మారింది. ఈ గుంత వల్ల వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులు ప్రమాదం జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను మాత్రం చేపట్టడం లేదని

మిగతా 2 లో...

# శిథిలావస్థలో పాఠశాల భవనం.. భయాం దోళనలో విద్యార్థులు



**బూర్గంపహాడ్,ఆగస్టు19(ప్రజా జ్యోతి):** ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తరగతి గదులు కురుస్తుండడంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. బూర్గంపాడు మండలంలోని చెరువు సింగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సాయంత్రం పాఠశాల తరగతి గది గోడ కూలిపోయిందని విద్యార్థులు ఆందోళన చెందారు మంగళవారం పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు

మిగతా 2 లో...

## ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తుందని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, ఏఈ చారి, ఐసీడీఎస్ సీడీపీవో రేవతి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, బాదం రమేష్రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, ఇంగువ రమేష్, బర్ల నాగమణి, సుగుణ, భూక్యా సేవాలాల్, ఆనంద్, నర్సింహ, శ్రీకాంత్, హాను, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో గుంత పొంచి ఉన్న ప్రమాదం



(మొదటి పేజీ తరువాయి...)

గ్రామస్తులు విమర్శిస్తున్నారు.వాహనాలు ఈ గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒకరోజే గుంతను గమనించగా ద్విచక్ర వాహనం చోదకులు కుటుంబ తో సహా గుంటలో పడడం జరిగింది. లేచిన వేల విషశం బాగుంది ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం గానీ,గాయాలు కాడంగానే జరగలేదు. అదే సమయంలో అటువైపు భారీ వాహనాల రాక లేకపోవడంతో అందరూ ఊపిరిపించుకున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించి మరమ్మత్తులు చేపించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. గుంత ద్వారా ఏ కుటుంబంలో కన్నీటి సంద్రంగా మార్చొద్దని అధికారులను, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## శిథిలావస్థలో పాఠశాల భవనం.. భయాందోళనలో విద్యార్థులు



(మొదటి పేజీ తరువాయి...)

బిక్కు బిక్కు మంటూ చదువును అభ్యసించవలసి వస్తుందని వాపోయారు. గోడ కూలిన సమయంలో తరగతి గదిలో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తరగతి గదుల గోడలు నీటితో నానిపోయి ఉన్నాయన్నారు. తరగతి గదిలో చదువుకోవాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందో అని చదువును సాగిస్తున్నామని అన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. సమాచారం అందుకున్న ఎంఈవో యదు సింహరాజు గ్రామానికి చేరుకుని భవనాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియజేశామని, ప్రత్యామ్నాయంగా గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి భవనానికి విద్యార్థులను తరలించి వారికి కావాల్సిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# వర్షాకాలం... పశువులకు వ్యాధుల కాలం..

**చర్ల , ఆగష్టు 19:(ప్రజా జ్యోతి ):** వర్షాకాలం వచ్చిందంటే మనుషులకే కాదు మూగజీవాలకు కూడా సీసనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నది సూక్ష్మజీవులు ఈగలు, దోమలు, కారణంగా మూగజీవాలకు గొంతు వాపు, జబ్బ వాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది.పశువులు ఈ వ్యాధి బారిన పడినట్లు అయితే సకాలంలో పాడి రైతులు పశువులకు వైద్యం చేయించాలని పశువుల వైద్యులు చెబుతున్నారు .వర్షాలకు మొలిచే లేత గడ్డిని తిన్న పశువులు 15 నిమిషాలకే వ్యాధి బారిన పడతాయని వ్యాధి లక్షణాలు బయటపడతాయని వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స చేయనట్లయితే మూగ జీవాలు మృత్యువాత పడతాయని పశు వైద్యులు చెబుతున్నారు. సాధ్యమైనంతవరకు పశువులు లేత గడ్డి తినకుండా రైతులు చూడాలని సూచించారు .ఇదే విషయంపై వానాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులపై చర్ల మండల పశువుల వైద్యాధికారి డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ సాధారణంగా వర్షాకాలంలో పశువులకు గొంతు వాపు,జబ్బ వాలు వ్యాధులు వస్తాయని ఈ వాపులు ప్రాణాంతకమైన వ్యాధులు అని అన్నారు .గొంతు వాపు వ్యాధి ఎక్కువగా నల్లటి గేదెలలో వస్తుందని ఈ వ్యాధి సోకిన గేదెలకు అకస్మాత్తుగా జ్వరం వస్తుందని మేత మేయవని తెలియజేశారు. గేదెలకు గొంతు పైన మెడ పైన వాపు కనిపిస్తూ శ్వాస పీల్చుకునేటప్పుడు ఆయాస పడుతూ ఉంటుందని గురక శబ్దం కూడా వినిపిస్తుందని నోటి నుంచి ముక్కు నుంచి ద్రవం కారుతూ పశువులు వణుకుతాయని అన్నారు .ఈ వ్యాధి తీవ్రత ఎక్కువైనట్లయితే పశువులు తీవ్ర జ్వరంతో బాధపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి మృత్యువాత పడే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఆరోగ్యవంతమైన పశువుల్లో



**చర్ల మండలం పశు వైద్యాధికారి డాక్టర్ సుధారాణి**

వర్షాకాలం సోకే వ్యాధుల్లో జబ్బ వాపు కూడా ఒకటని ఇది ముఖ్యంగా ఆవులలో లేగ దూడలలో కనిపిస్తూ ఉంటుందని ఈ జబ్బు వాపు వచ్చిన పశువులు తీవ్ర జ్వరంతో బాధపడి జబ్బంతా నల్లగా కమిలిపోయి వాపు వస్తుందని ,కండరాలు ఉబ్బుతాయని వాటిలో గాలి నీరు చేరి తీవ్రమైన నొప్పితో బాధపడతాయని తెలియజేశారు. ఆరు నెలల నుంచి మూడు నెలల లోపు ఉన్న పశువులకి ఈ వ్యాధి ఎక్కువగా సోకే అవకాశం ఉందని చర్ల మండల పశు వైద్యాధికారి తెలియజేశారు. వర్షాకాలంలో పశువులకు జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గొంతు వాపు జబ్బ వాపులకు టీకాలు వేయించాలని దోమల ఉండకుండా నివారణ చర్యలు చేపట్టాలని గేదెలు ఆవులు ఉండే కొట్టాలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బురద నీరు లేకుండా చూసుకోవాలని పరిసరాలు మొత్తం బ్లీచింగ్ పౌడర్ తో తేమ లేకుండా చూసుకోవాలని దోమలు ,ఈగలు వర్షాకాలంలో పశువులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుంటే వాటికి సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు . ఈ సందర్భంగా అవి నివసించే ప్రదేశాలలో దోమలు ఈగలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కిరోసిన్ లాంటి మందులను పిచికారి చేసి దోమల వ్యాప్తిని ఈగల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. ఈ దోమలు ఈగలు ఎక్కువగా కుట్టటం వల్ల పశువుల శరీరాల పైన పుండ్లు పడతాయని వాటిని నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మూగజీవాలకు రాకుండా ఉండాలంటే టీకాలు వేయించుకొని పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా తేమ లేకుండా చూసుకున్నట్లయితే మూగజీవాలకి వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని అన్నారు .మండల పరిధిలో పశువులకు గొంతువాపు జబ్బ వాపు లాంటి సీజనల్ వ్యాధులు వచ్చినట్లయితే చర్ల మండలంలో ఉన్న పశు వైద్యశాలకి మూగజీవాలను తీసుకువచ్చి చికిత్స చేయించుకోవాలని అన్నారు . జూన్, జూలై ,ఆగస్టు మూడు నెలల్లో ఇప్పటివరకు 3000 హెచ్ ఎస్ వ్యాక్సిన్లు చర్ల మండలంలో పశువులకు వేయడం జరిగిందని పశు వైద్యాధికారి డాక్టర్ సుధారాణి తెలియజేశారు.పశు వైద్యశాలలో మందులన్నీ అందుబాటులో ఉన్నాయని తెలియజేయడం జరిగింది మేకలు గొర్రెలకు కూడా వర్షాకాలం చీడ పారుడు రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని లక్షణాలు కనిపించినట్లయితే పశు వైద్యశాలకు తీసుకురావాలని అన్నారు .

# పెద్ద పెద్ద కలలు కనండి వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడండి

**ఆశ్రమ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల మోటివేషన్ తరగతులలో ఎమ్మెల్యే జారె**

- **ఎమ్మెల్యే జారె చొరవతో ఇన్స్పైర్ & ఇగ్నైట్ కార్యక్రమం విజయవంతం**
- **ఇన్స్పైర్ & ఇగ్నైట్ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకి పూలదారి వంటిది ఎమ్మెల్యే జారె**







**దమ్మపేట,ఆగష్టు 19, (ప్రజాజ్యోతి ):** అశ్వారావుపేట నియోజకవర్గం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ & ఇగ్నైట్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. దమ్మపేట మండలంలోని అంకంపాలెం గిరిజన బాలికల జూనియర్ కళాశాల,డిగ్రీ ఆశ్రమ కళాశాల విద్యార్థినులకు, ఏహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల అంకంపాలెం,ఏహెచ్ఎస్ చీపురుగూడెం బాలుర ఆశ్రమ పాఠశాలల్లో మూడు చోట్ల ఈ కార్యక్రమం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చిన మోటివేషన్ స్పీకర్లు విద్యార్థులకు విలువైన మార్గదర్శకాలను అందించారు. చదువులలో ఉత్తమ ఫలితాలు రాబట్టటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం, జీవితలక్ష్యసాధనలో పట్టుదల జీవితంలో ఆత్మవిశ్వాసం ప్రాధాన్యతల గురించి చక్కగా వివరించారు. విద్యార్థులు కష్టపడి ముందుకు సాగాలని స్పష్టమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిడ బ్ల్యాఓ చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ రాబోయే కాలంలో కూడా ఇలాంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఐటీడీఏ పరిధిలో విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇన్స్పైర్ & ఇగ్నైట్ ఫౌండర్ శ్రీ కే. లక్ష్మారెడ్డి చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమం ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్ద పెద్ద కలలు కనండి వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు.పట్టుదలతో చదివితే గ్రామీణ ప్రాంతం నుండి కూడా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందనే చక్కని సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ ,సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య వ్యవస్థపై దృష్టి సారించాలి





**ఇల్లందు, ఆగస్ట్ 19, ప్రజాజ్యోతి:** అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థపై అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో మండలంలోని పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్ష ప్రభావం వలన గ్రామాల్లో దెబ్బతిన్న అంతర్గత రోడ్లు, బీటి రోడ్లు గుర్తించి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని తెలిపారు. చెరువులు, కుంటలు పొంగి పోర్లుతున్నాయని, చిన్న పిల్లలను అటువైపు వెళ్ళకుండా చుడాలని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి నిర్విరామంగా కొనసాగాలని, ప్రజలకు ఇబ్బంది కలుగవద్దన్నారు. వర్షా ప్రభావం వలన నియోజకవర్గ ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. గ్రామాలలో లోతట్టు ప్రాంతాలు, పురాతన ఇండ్లలో నివసించే వారిని గుర్తించాలని, దోమల బేడద పెరిగే అవకాశం ఉన్నందున, నీరు నిల్వ లేకుండా చుడాలని, బ్లీచింగ్, దోమల మందులను చల్లించాలని కోరారు. మండలంలో ఉన్న ప్రభుత్వ హస్టల్ లలో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు సక్రమంగా మెనూ అందించాలని, ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, తప్పు జరిగే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితి రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు చెరువులు, కుంటలు అలుగు పడినందున చుట్టు పరిసర ప్రాంతాలకు చిన్న పిల్లులు రాకుండా చుడాలన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, డిఎస్పి ఎన్. చంద్రభాను, యంపిడిఓ ధన్ సింగ్, ఏఓ సతీష్, కొమరారం పిహెచ్సీ డాక్టర్ లోహిత, రొంపేడు డాక్టర్ కమిత, పశు వైద్యురాలు డాక్టర్ హర్షిత, రెవెన్యూ ఆర్ఐ కామేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాలాజి, విద్యుత్ శాఖ ఏఈ హర్షిణి, పిఏసీఎస్ చైర్మెన్ మెట్ల కృష్ణ, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు మూతి కృష్ణ, బానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి



**ఇల్లందు, ఆగస్ట్ 19, ప్రజాజ్యోతి:** వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఇల్లందు పోలీస్ స్టేషన్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద డీజే లు పెట్టవద్దన్నారు. రాత్రి సమయాలలో గుంపులుగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. విద్యుత్ వైర్ల కింద మండపాలు విగ్రహాలు పెట్టవద్దని, విద్యుత్, అగ్నిమాపక శాఖల అనుమతులు కూడా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు హసీనా, సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరతను తక్షణమే తీర్చాలి



**ఇల్లందు, ఆగస్ట్ 19, ప్రజాజ్యోతి:** జిల్లాలో యూరియా కొరతను ప్రభుత్వం తక్షణమే తీర్చాలని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు సమృద్ధిగా పడుతుండడం వల్ల ప్రస్తుత తరుణంలో వరినాట్లు చివరి దశకు రావడం జరిగిందని, పత్తి, మొక్కజోన్న పంటలకు కావలసిన యూరియా దోరకక రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ప్రాథమిక సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాలు, ఫెర్టిలైజర్స్ షాపుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని, ప్రస్తుత సీజన్ లో రైతులకు ఎంత యూరియా అవసరమో అంచనా వేయడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రైతులు ఉదయం నుంచి రాత్రి వరకు క్యూ లైన్ లలో నిలబడిన ఒక్క బస్తా కూడా దొరటం లేదని, చెప్పులను లైన్ లలో పెడుతూ ప్రభుత్వంపై నిరసన తెలుపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంపై ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ, రైతుల పాలిట శాపంగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చి రైతులకు అవసరమైన యూరియా వెంటనే సరఫరా చేయాలని, లేనియెడల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి ప్రభుత్వంపై నిరసనలు, ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ డే దినోత్సవం



**చంద్రుగొండ ఆగస్టు 19 ప్రజా జ్యోతి:** చంద్రుగొండ మండలం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఫోటోగ్రాఫర్ అంతా కలిసి కేక్ కట్ చేసి కేక్ పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం ద్వారా ముద్ర లోన్ సదుపాయం కల్పించాలని ప్రమాద బీమా హెల్త్ కార్డులు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు గుర్రం సురేష్, పణితి రవి, బరగడి వీరభద్రం, లక్ష్మణ్, సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన రావులపల్లి ,మానే





**భద్రాచలం,ఆగస్టు 19,ప్రజాజ్యోతి :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ను భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం నాయకులైన రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రావులపల్లి రాంప్రసా ద్, మానే రామకృష్ణలు కేటీఆర్ ను త్వరలో భద్రాచలం పర్యటనకు రావాలని కోరారు. వారి విజ్ఞప్తిని మన్నించిన కేటీఆర్ వచ్చే నెలలో భద్రాచలం పర్యటనకు వస్తానని హామీ ఇచ్చారని అన్నారు . కేటీఆర్ భద్రాచలం పర్యటనతో పా ర్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుందని తెలుస్తోంది. కేటీఆర్ పర్యటనతో భద్రాచలంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే



**భద్రాచలం టౌన్,ఆగస్టు 19(ప్రజాజ్యోతి ):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని గోదావరి కరకట్ట వద్ద గౌతమీ ఘాట్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు జోసెఫ్ నిసెఫోర్ నీప్సే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ఫోటోగ్రఫీ లో ఉన్న సమస్యలపై సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా కార్డులు మంజూరు చేయాలని కోరారు.

## కార్మికులకు రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలి - టీయూసీఐ డిమాండ్

**భద్రాచలం ,ఆగష్టు 19,ప్రజాజ్యోతి :** కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ డిమాండ్ చేసింది. సోమవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో జరిగిన సమావేశంలో, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఈ మేరకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 20 నెలలు కావస్తున్నా, కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ, కేజీబీవీ, మధ్యాహ్న భోజన పథకం, ఆశా, అంగన్ వాడీ కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని వారు పేర్కొన్నారు.అంతేకాకుండా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి 'మహిళా పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో, టాక్సీ డ్రైవర్లు పని కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో డ్రైవర్లకు నెలకు రూ. 12,000 ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్, సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, కోశాధికారి పాయం వెంకన్న, జిల్లా నాయకులు వేల్పుల రమేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.




## ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆరోగ్య శిభిరం



**చర్ల, ఆగష్టు 19(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం కొయ్యూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ స్కూల్లో ఆరోగ్య శిభిరం నిర్వహించడం జరిగినది.ఈ ఆరోగ్య శిబిరంలో 96 మంది విద్యార్థులకు వివిధ చిరు వ్యాధులకు వైద్యం చేయటం జరిగింది . అందులో జ్వరంతో బాధపడుతున్న ఐదుగురు విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి సాధారణ జ్వరంగ నిర్ధారించి వైద్యం అందించడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ హారిక మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా దోమలు కుట్టకుండా చూసుకోవాలని నిద్రపోయే హాల్ లో ఐదు గంటలకి కిటికీలు మూసివేయాలని పడుకునే సమయంలో పూర్తి వస్త్రములు ధరించాలని తెలియజేశారు. అనంతరం వంట శాలను పరిశీలించి తగు సూచనలు సిబ్బందికి ఇవ్వడం జరిగినది. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే వెంటనే సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వందన బిదాస్ హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్, హెల్త్ అసిటెంట్ నరసింహ, ధర్మారావు, స్వరూప మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ తులసి ,స్కూల్ నర్స్ కరుణజ్యోతి పాల్గొన్నారు.

# జంగాలపల్లి గ్రామంలో కన్వర్జెన్సీ గ్రామసభ

- హరిత వనాలను ఏర్పాటు చేయాలి
- ఎంపీడీవో మల్లీశ్వరి .





**టేకులపల్లి, ఆగష్టు 19, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టేకులపల్లి మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ జంగాలపల్లి గ్రామంలో అటవీశాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కలిసి కన్వర్జెన్సీ గ్రామసభను మండల పరిషత్ అభివృద్ధి అధికారి బైరు మల్లేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ హరితవనాలు ఏర్పాటు చేయడంలో భాగంగా వన సంరక్షణ సమితి సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.మండలంలో 20 ప్లాంటేషన్లలో వెదురు, టేకు మొక్కలతో కలిపి మొత్తం 44 000 మొక్కలను నాటించి విఎస్ఎస్ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాడం లక్ష్యమని గ్రామస్తులకు వారు వివరించారు. అటవీ భూములలో ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో మల్లీశ్వరి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎండి ముక్తార్ హుస్సేన్ పాల్గొని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేయాలని ఐదు సంవత్సరాల తర్వాత వచ్చిన ఆదాయం విఎస్ఎస్ సంఘానికి ప్రతిఫలాలు అందుతాయని తెలియజేయడం జరిగినది. గ్రామస్తులు ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్,ఈ కేవైసీ,ఎన్ పి సిఐ చేయించుకోవాలి అని వారు తెలియజేశారు. బోడు పంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో రైతు గుజ్జుల అనంతలక్ష్మి పెంచుతున్న నిమ్మ తోటను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎండి ముక్తార్ హుస్సేన్ ,అదనపు కార్యక్రమా అధికారి కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య కార్యదర్శు లు రమాదేవి, సన్యాసి, సతీష్, అటవిశాఖ సిబ్బంది హతిరం,రామ్మూర్తి, గాంధీ, గౌరీ, ప్రశాంత్ లు ఉపాధి హామీ సిబ్బంది భీముడు, ఈశ్వరి,సత్య నారాయణ, నరేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల 21న భద్రాచలం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

- అకోజు సునీల్ కుమార్



**భద్రాచలం,ఆగష్టు 19,ప్రజాజ్యోతి :** ఈనెల 21న భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ అకోజు సునీల్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పట్టణంలోని అన్ని వార్డుల పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, తాండ్ర వెంకటరమణ తదితర ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఆయన మాట్లాడుతూ, సమావేశంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణ వంటి అంశాలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో–కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక, అంబటి కర్ర కృష్ణ, బసిబోయిన మోహన్ రావు, పసుపులేటి రమేష్, రావూరి రవి కిరణ్, రాఘవ, బాడిస నాగరాజు, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, నోముల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని కొరత స్పందించిన ఎంఈఓ



**చర్ల, ఆగష్టు 19(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు గ్రామ పర్యటనలో భాగంగా గుంపెనగుడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టీచర్ ఒక్కరే ఉండడం వలన విద్యార్థులకి కొంత ఇబ్బంది ఏర్పడుతుంది అని ఇట్టి విషయం పై మండల సిపిఎం పార్టీ కారదర్శి మచ్చ రామారావు దృష్టికి రాగ గ్రామ పర్యటనలో భాగంగా గంపెనగూడెంను సందర్శించగా పాఠశాలలో ఉపాధ్యాయలు ఒకరు సెలవులో ఉన్నారు అని తెలియటంతో వెంటనే ఎంఈఓ ను సంప్రదించగ విషయం తెలుసుకున్న ఎంఈఓ సానుకూలంగా స్పందించి మరో ఉపాధ్యాయలను నియమించడం జరిగింది అని పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మరల ఉపాధ్యాయల కొరత లేకుండా చూస్తా అని ఎంఈఓ స్పందించడం చాలా సంతోషం అని మచ్చ రామారావు అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి మచ్చ రామారావు. మండల కమిటీ సభ్యులు పొదుపుగంటి సమ్మక్క, గుంపెనగూడెం గ్రామస్తులు పాల్గున్నారు.

## సిపిఐ 4 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**టేకులపల్లి,ఆగష్టు19,ప్రజాజ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 4 వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఆగష్టు 20,21 ,22 ల తేదీ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గాజుల రామవరంలో జరిగే, మహాసభల జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ టేకులపల్లి సిపిఐ కార్యాలయంలో మం గళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ లో ఆవిర్భవించిన వందేళ్లు కాలంలో చేసిన పోరాటాలు, త్యాగాలు, వేల కట్టలేనివి అన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు కుట్ర కేసులను ఎదుర్కొని జైల్లలో నిర్బంధించబడి వారి ప్రాణ త్యాగాలు చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి, రైతుల భూమికోసం సామాజిక న్యాయం కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరు లై అన్నారు. తెలంగా ణ రాష్ట్ర సాధనలో సిపిఐ మహోజ్వల పాత్ర నిర్వహించిందన్నారు. కార్మిక, కర్ష క,యువజన. విద్యార్థి,మహిళా శ్రమజీవుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని తెలిపారు.వృత్తి సంఘాలను నిర్మాణం చేసి వారి హక్కుల కోసం నిరంతరం కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితంగా వందేళ్ళ చరిత్రను ఈ 4 వ రాష్ట్ర మహాసభలో జాతీయ రాష్ట్రానికి సంబంధించిన నాయకులు పాల్గొంటారని రామ్ చందర్ తెలిపారు.

## నూతన గిరిజన బాలికల హాస్టల్ నిర్మించాలి




**చర్ల, ఆగష్టు 19(ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలో ఉన్న బాలికల గిరిజన హాస్టల్ శిథిలావస్థలో ఉన్నదని ఈ భవనాన్ని తక్షణమే కూల్చివేసి అద్దేభవనం ఏర్పాటుచేసి కొత్త భవనం నిర్మించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు పి వై ఎల్ ప్రగతిల యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం పి డి ఎస్ యు మండల నాయకురాలు శిరీష అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ 130 మంది విద్యార్థులు ఈ భవనంలో ఉంటున్నారని ఈ భవనం నుంచే స్కూలు వెళ్లి చదువుకుంటున్నారని అలాంటి భవనం శిథిలావస్తలో ఉన్నదని వర్షాలు తీవ్రతరం కావడంతో గోడలు మొత్తం నాని కురుస్తున్నాయని పెచ్చులు ఊడి మీద పడుతున్నాయని ఆయన అన్నారు. బిల్డింగ్ కూడా కూలిపోయే పరిస్థితిలో ఉందని విద్యార్థినిలు భయాందోళనలో ఉన్నారని ఈ బిల్డింగు శిథిలావస్థకు వచ్చిందని అధికారులకు తెలిసిన పట్టించుకోనే పరిస్థితుల్లో వాళ్ళు లేరని బాత్రూములు కూడా సరిపోను లేవని తక్షణమే నూతన బిల్డింగును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ బిల్డింగ్ లో విద్యార్థినిలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ముందే ప్రమాదాన్ని గమనించి ప్రభుత్వ అధికారులు అప్పటివరకు తాత్కాలిక హాస్టల్ నీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద దోబూచులాడుతున్న గోదావరి

**భద్రాచలం, ఆగస్టు 19,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి దోబూచులాడుతోంది. ఒకసారి పెరుగుతూ...మరోసారి తగ్గుతూ నిలకడగా ప్రవహిస్తోంది. ఉదయం 6 గంటలకు 37.30 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 36.40 అడుగులకు తగ్గింది. సాయంత్రం 3 గంటలకు 36 అడుగులు ఉండగా 5 గంటలకు వరద ప్రవాహం క్రమంగా పెరిగి 36.20 అడుగులకు చేరుకుంది. ఎగువన కురుస్తున్న వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదావరి నదిలోకి వరద వచ్చి చేరడంతో ఇక్కడ వరద ప్రవాహం తగ్గి గోదావరి నిలకడగా ఉంది. ఇదిలా ఉండగా రాత్రికి గోదావరి వరదనీటిమట్టం కొంతమేర పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యుసీ అధికారులు చెబుతున్నారు.






## ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు





**పినపాక,ఆగస్టు, 19 (ప్రజాజ్యోతి ):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పినపాక కరకగూడెం మండలాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పినపాక, కరకగూడెం మండలాలలో ఫోటో & వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సారయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కరకగూడెం మండలంలో ఫోటో గ్రాఫర్ ల ఐక్యతను చాటుతూ ఫోటో గ్రాఫర్ లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతం కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాకుండా సమాజాన్ని మలచగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. “ఒక ఫోటో వెయ్యి పదాలకు సమానం” అనే నానుడిని గుర్తుచేస్తూ, చరిత్రను సజీవంగా నిలుపడంలో ఫోటోగ్రఫీ అపారమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తేవడంలో, సాంస్కృతిక సంపదను తరతరాలకు అందించడంలో ఫోటోగ్రఫీ ప్రాధాన్యం ఎంతగానో ఉందని విశదీకరించారు. అదేవిధంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుమ్మడి వెల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వాగబోయిన సాంబశివరావు, కోశాధికారి, గాంధర్ల సతీష్, ఫోటో గ్రాఫర్ లు గుండు వెంకట నారాయణ, రంజిత్, సుధాకర్, విష్ణు, రాజేందర్, సాయి, వెంకట్,దిలీప్, మోహంత్, రెండు మండలాల ఫోటో గ్రాఫర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రుగొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన వాయిదా

- త్వరలో పర్యటన వివరాలు వెల్లడిస్తాం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ముఖ్వ విజయబాబు
- చివరి క్షణంలో పర్యటన వాయిదా పడటంతో నిరాశ చెందిన గిరిజనులు .









**చంద్రుగొండ ఆగస్టు 19 ప్రజా జ్యోతి :** ఈనెల 21వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తాత్కాలికంగా వాయిదా పడినట్లు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ముఖ్వ విజయబాబు తెలిపారు... మంగళవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం హెలిప్యాడ్, సభాస్థలి, పనులను పరిశీలించారు. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులు పాటు భారీ వర్షాలు ఉన్నాయని. అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్ జోన్ లో డటం వల్ల రాష్ట్ర సీఎంవో కార్యాలయం నుంచి సీఎం పర్యటన వాయిదా వేస్తున్నట్లు సమాచారం వచ్చింది. ఇదే విషయంపై రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ముఖ్వ విజయబాబు ను వివరణ కోరగా... తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో వాతావరణం అనుకూలించకపోవడంతో పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. అలాగే ఢిల్లీలో ఉపరాష్ట్రపతి నామినేషన్ ప్రక్రియ ఉండటంతో ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి నామినేషన్ ప్రక్రియలో పాల్గొననున్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి పర్యటనను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. మళ్లీ తిరిగి ముఖ్యమంత్రి పర్యటన ఎప్పుడు ఉంటుందో త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఇదిలా ఉండగాముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడినట్లు సమాచారం రావడంతో గిరిజనులు ఒక్కసారిగా నిరాశ చెందారు. ముఖ్యమంత్రి గ్రామానికి వస్తున్నారని ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ ఇళ్లను సుందరంగా తీర్చిదిద్దారు. ముఖ్యమంత్రికు స్వాగతం పలుకుతూ ఇప్పటికే ఫ్లెక్సీలను సిద్ధం చేసుకున్నారు. ఒక్కసారిగా ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడినట్లు సమాచారం రావడంతో గిరిజనులు ఒక్కసారిగా నిరాశకు లోనయ్యారు.

## ఆశా వర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**బూర్గంపహాడ్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ):** ఆశావర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల సమస్యలపై ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వైద్యురాలు లక్ష్మీసాహితికి అందజేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ 25న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఆశాలకు పిలుపునిచ్చారు. ఆశాలకు నెలకు రూ.18వేలు పారితోషికం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలతో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జూలై, ఆగస్టు వేతనాలు నెలచివరినాటికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు బుచ్చమ్మ, తారాదేవి, సుగుణ, తోకల రత్నకుమారి, బాయమ్మ, భారతి, నాగమణి, వెంకటరమణ, సీత, తిరుపతమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న పుణ్యపు వాగు



**టేకులపల్లి, ఆగస్టు19, ప్రజాజ్యోతి:** మండలంలో గత నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున్న పుణ్యపు వాగు ఉధృతంగా ప్రవహించడంతో సంపత్ నగర్,చింతోని చిలక, ఆళ్లపల్లి వైపు వెళ్ళు రాకపోకలు నిల్చుకోవడం జరిగినది.చెరువుల్లోకి వరద చేరుతున్నాయి. రైతులు నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.వరద నీటితో వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 19,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## యూరియా ఉపయోగం పై రైతులకు అవగాహన



**జూలూరుపాడు, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ) :** జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ సహకార సంఘాన్ని వ్యవసాయ అధికారులు ఏ డి ఏ ఏవో దీపక్ ఆనందులుసందర్శించారు సహకార సంఘంలో యూరియా నిలువలపై ఆరా తీశారు రికార్డులు పరిశీలించారు రైతులకు అవగాహన కల్పించారు. యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని యూరియా పై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నేనొయూరియా నానో డీఏపీ ల గురించి రైతులు ఏ సమయంలో ఎంత మోతాదులో వాడాలి అనే విషయంపై అవగాహన కల్పించారు అవసరానికి మించి యూరియా వాడాల్సిన అవసరం లేదని సూచన మేరకే యూరియాని ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు. సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

- టియుసిఐ డిమాండ్.




**భద్రాచలం టౌన్, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి ):** కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలనిటియుసిఐ టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్యుల సమావేశం, సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆఫీసులో జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి, అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి,పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న, కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. మున్సిపల్, గ్రామపంచాయతీ, కేజీబీవీ, మిడ్డే మీల్స్, మధ్యాహ్నం భోజనం, ఆశ అంగన్వాడి తదితరగాల కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదన్నారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో మోటార్, టాక్సీ తదితర కార్మికులకు పనులు లేకుండా ఉన్నారని వాటిని ఎక్కే వారే లేరని, ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు 12,000 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం నోరు మెదపడం లేదని అన్నారు.దీనివల్ల ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున కార్మికులను ఉద్యమాలకు సిద్ధం చేస్తామని హెచ్చరించారు. నిజమా విషయంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, కోశాధికారి పాయం వెంకన్న, జిల్లా నాయకులు వేల్పుల రమేష్నాయకులు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరాలు విజయవంతం

- ఐటీడీఏ పీవో రాహుల్




**భద్రాచలం, ఆగస్టు 19,ప్రజాజ్యోతి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాసతరంగిణి వార్త ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్రచికిత్సా శిబిరాలు విజయవంతమయ్యాయి. మంగళవారం ఈ కార్యక్రమానికి హాజరైన ఐటీడీఏ పీవో రాహుల్ 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్ లో పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పీవో మాట్లాడుతూ భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటిచూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్నారని, వారికి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు గొప్పవని అభినందించారు. శిబిరంలో డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ పీవో సహాయ, సహకారాలతో ఈ శిబిరాలు నిర్వహించామని ధన్యవాదాలు తెలిపారు. 600 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారని, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్లో పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. డిప్యూటీ డీఎంహెచ్వో చైతన్య, వైద్యులు భానుప్రసాద్, రాజారెడ్డి, ప్రో గ్రామ్ చైర్మన్ హరిశ్చంద్రనాయక్, కమలా రాజశేఖర్, పల్లంటి దేశప్ప, సిద్ధా రెడ్డి, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కారు దిగుతూనేఉన్నారు

- ఆగని వలసలు ,దుబ్బ తండా నుంచి 25 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



**జూలూరుపాడు, ఆగష్టు 19(ప్రజా జ్యోతి ):** జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామ శివారు దుబ్బ తండా నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో జూలూరుపాడు మండల నాయకులు చావా వెంకటరామారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోనే చేరిన వారందరూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ అల్లాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

- సిపిఎస్ మహాధర్న పోస్టర్ ఆవిష్కరణ



**బూర్గంపాడు, ఆగష్టు 19 (ప్రజా జ్యోతి):** సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పి ఆర్ టి యు ఉద్యోగాల సంఘం అధ్యక్షులు భాస్కర్ రావు అన్నారు. మండలంలోని మొరంపల్లి బంజరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద పిఆర్టియు ఆధ్వర్యంలో సిసిఎస్ మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల భవిష్యత్తు రక్షణ కోసం ఓ పి ఎస్ అమలు తప్పనిసరి అని పేర్కొన్నారు. బి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సిసిఎస్ మహాధర్నాను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి మోహన్, ఉపాధ్యాయులు లక్ష్మీ గాయత్రి, రవి, లక్ష్మి పాల్గొన్నారు.

## ఎస్టీ కమ్యూనిటీ హాల్ కి స్థలం కేటాయించండి

- ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత



**చర్ల, ఆగష్టు 19(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం ఆదివాసి జేఏసీ సభ్యులు మండల రెవెన్యూ అధికారిని , చర్ల మండల సిఐ రాజు వర్మని కలిసి కొమరం భీం విగ్రహ స్థాపనకు కమ్యూనిటీ హాల్ కి స్థలం కేటాయించవలసిందిగా వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోయం రాజారావు , కాపుల కృష్ణ అర్జున్ రావు , మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప శ్రీనివాస్, రామకృష్ణ తుడుం దెబ్బ నాయకులు ఇరుప వసంతరావు , కారం నరేష్, కారం కన్నారావు , శ్యామల రామారావు బెండమైన మురళి ఉయికబాలకృష్ణ , సాయం శేషు కాక రాంబాబు , సిడం హిమగిరి కోరం సూర్యనారాయణ , సోడి ప్రదీప్ , తునికి పాండురాజు గారు కారం సురేష్, నరేందర్ , తాటి వెంకటరమణ పాల్గొన్నారు .

# పది నెలలుగా జీతాలు లేవు

- గిరిజన కార్మికుల గోడు పట్టని ప్రభుత్వం
- ఎమ్మెల్యేలు, మంత్రులకు ఎంపీలకు నెల నెలా జీతం
- గిరిజన కార్మికులను పట్టించుకోని గిరిజన ఎమ్మెల్యేలు
- సమ్మె చేస్తామని ఐటి డిఎ పిఓకి నోటీసు ఇచ్చిన పిఎంహెచ్ హాస్టల్ వర్కర్లు



**భద్రాచలం టౌన్, ఆగష్టు 19(ప్రజా జ్యోతి):** గిరిజన సంక్షేమ శాఖ పోస్టుమెట్రిక్ హాస్టల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ గిరిజన కార్మికులకు 10 నెలలుగా జీతాలు లేవు జీతాలు చెల్లించాలని ఎన్నిసార్లు అధికారులకు మొర పెట్టుకున్న మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందన కరువైంది ఈ నేపథ్యంలో తమ సమ్మె చేస్తున్నామని ఐటిడిఏ పిఓ గారికి సిఐటియు ఆధ్వర్యంలో పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి మాట్లాడుతూ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు తీసుకుంటున్నారని వారికి జీతాలు ఇవ్వటానికి మాత్రం ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉంటాయి కానీ గిరిజన కార్మికులకు 10 నెలలుగా జీతాలు ఇవ్వటానికి డబ్బులు లేవాఅని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజన కార్మికుల కంటే రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలు ,మంత్రులు పేద వాళ్ల అని సిఐటియు ప్రశ్నించింది . ఇప్పటికే అనేకసార్లు జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలకు హాస్టల్ వర్కర్ల గోడు వెళ్ళబోసుకున్న ఒక్క ఎమ్మెల్యే కూడా హాస్టల్ వర్కర్ల జీతాల సమస్యపై నోరు విప్పలేదని సిఐటియు పేర్కొన్నది .గిరిజనుల ఓట్లతోటి గెలిసి గిరిజన కార్మికుల సమస్యల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేని నిస్సహాయ స్థితిలో గిరిజన ఎమ్మెల్యేలు ఉన్నారా అని సిఐటియు ప్రశ్నించింది .10 నెలలుగా జీతం లేకుండా కార్మికులు ఎలా బతుకుతారు? ఆ కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తాయి అనే కనీస సోయి కూడా రాష్ట్రస్థాయి అధికారులకు ,మంత్రులకు లేకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిఐటియు పేర్కొన్నది. గిరిజనుల కోసమే తాము ఉన్నామని ఊకదంపుడు మాటలు చెబుతున్న జిల్లాలోని ముగ్గురు మంత్రులకు పది నెలలుగా జీతాలు లేవన్న సంగతి ఇప్పటికి పది సార్లు విన్నవించినా ఒక్క మంత్రి కూడా సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోకపోవడం బాధ్యత రాహిత్యం కాదా అని సిఐటియు ప్రశ్నించింది. రోజుకి 14 గంటలకు పైగా పని చేస్తున్నప్పటికీ ప్రస్తుతం ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యపై ఆగస్టు 12వ తేదీన హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలోనూ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి గారికి ప్రజా భవన్ లో అధికారులకి ముఖ్యమంత్రి గారి కార్యాలయంలోనూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయంలోనూ వినతి పత్రాలు అందజేశామని సిఐటియు నాయకులు పేర్కొన్నారు ఏ అధికారి దగ్గరికి వెళ్లిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయించలేదని సమాధానం చెబుతున్నారని సిఐటియు పేర్కొన్నది ఈ అధికారులు మంత్రులు ప్రజాప్రతిని సమాధానాలు వింటుంటే ప్రభుత్వం అంటే ఏమిటో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం అంటే ప్రజాప్రతినిధులు అధికారులు మంత్రి వర్గం మంత్రులు కాదా అని సిఐటియు ప్రశ్నించింది 10 నెలలుగా బడ్జెట్ కేటాయించలేని దుస్థితి ప్రభుత్వానికి ఉన్నప్పుడు ఎందుకు హాస్టల్లో నడుపుతున్నారో కార్మికులతో ఎందుకు వెట్టిచాకిరి చేయిస్తున్నారు సమాధానం చెప్పాలని సిఐటియు ప్రశ్నించింది ఇప్పటికే అనేకసార్లు ప్రభుత్వానికి రాష్ట్రస్థాయి అధికారులకు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోలేదు కాబట్టే తమ సమ్మె చేయాలని నిర్ణయించుకుని నోటీసు అందజేశామని ఇప్పటికే రెండు సార్లు సమ్మె నోటీసు ఇచ్చామని దీని కొనసాగింపుగా ఆగస్టు 23 తర్వాత నుంచి ఏ రోజు నుండైనా తమ సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంగళవారం ఐ టి డి ఏ పీవో గారికి తెలియజేశారు స్పందించిన ఐటీడీఏపీఓ ఆగస్టు 22 వరకు వేసి చూడమని ఆ తర్వాత నిర్ణయం తీసుకోండని చెప్పారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఐటీడీఏ బడ్జెట్ నుండైనా ఒక ఐదు నెలల జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటే తాము సమ్మెగురించి పునరాలోచన చేస్తామని సిఐటియు నాయకులు పిఓపి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హీరోలాల్ పట్టణ నాయకులు భూపేందర్ పి ఎం హెచ్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జలంధర్ జయ తిరుపతమ్మ రామ స్వరూప లక్ష్మి సుగుణ జ్యోతి శ్యామల తదితరులు పాల్గొన్నారు

## జిల్లా జడ్జిని సన్మానించిన అహ్మద్



**పాల్వంచ(రూరల్ ),ఆగష్టు 19,ప్రజా జ్యోతి:** ప్రముఖ సామాజిక సేవా సంస్థ నేతాజీ యువజన సంఘం సేవా ప్రస్థానం 32 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.జిల్లా జడ్జి పాటిల్ వసంత్ నేతాజీ యువజన సంఘం చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు,తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం - అండగా మేము సైతం ఫౌండేషన్





**దమ్మపేట,ఆగష్టు 19, ( ప్రజాజ్యోతి ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలం, గాండ్లగూడెం గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమై, కట్టుబట్టలతో ఉన్న విషయం తెలుసుకున్న దమ్మపేట మండలంకు చెందిన మేము సైతం ఫౌండేషన్ వారు, కొంత మంది దాతల సహకారంతో ఆ కుటుంబానికి 50 కేజీల రైస్,నిత్యవసర సరుకులు,వంట సామాగ్రి,దుస్తులు,దుప్పట్లు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ ఫౌండర్ తంబళ్ల రవి, టీం సభ్యులు కోమటి వేణు,రాయల పోలయ్య,దారా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వరలక్షణాలు కనిపిస్తే వెంటనే తెలియజేయండి

- పరిసరాల,వ్యక్తిగత శుభ్రతపై విద్యార్థులకు వివరించిన డా. రాందాస్
- విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యసిబ్బంది



**అశ్వారావుపేట, ఆగష్టు 19, ప్రజాజ్యోతి:** వసతిగృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు జ్వరలక్షణాలు కనిపిస్తే వెంటనేవైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రాందాస్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల ముస్లిం మైనారిటీ బాలికల కళాశాల వసతిగృహాలలో వైద్య శిబిరం నిర్వహించారు. 30మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించగా ఎవరికి మలేరియా టైఫాయిడ్ నిర్ధారణ కాకపోవడంతో చిరు వ్యాధులకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం వలన దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. డ్రైడే పాటించాలని వసతిగృహ సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎన్ఎం సుజాత, ఎంఎల్ హెచ్ పి స్రవంతి హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా చేతన పుట్టినరోజు వేడుకలు

**భద్రాచలం, ఆగస్టు 19,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తన కుమార్తె చేతన భూక్యా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, పట్టణ ప్రముఖులు కొప్పుల మురళి, జిందా ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం చేశారు. చేతన పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్, ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టినరోజు వేడుకలను కూడా ఇదే వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మాన్ సింగ్, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, వసంత, భాస్కర్, ఆశ తదితరులు పాల్గొన్నారు. తమ పిల్లల పుట్టినరోజులను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ద్వారా వారు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.







# భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాల నిర్వహించండి

- **శ్రీ లక్ష్మీగణపతి ఉత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే.**



**అశ్వారావుపేట, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:** సాంప్రదాయబద్ధంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆలయ కమిటీ భాద్యులకు సూచించారు. నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కొలువుతీరి ఉన్న లక్ష్మీ గణపతి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను ఈనెల 27వ తేదీ నుండి 9 రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఎమ్మెల్యే జారే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని, అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకొని నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బాలేపల్లి నాగరాజు, ఉత్సవకమిటీ అధ్యక్షులు తోకల హరీష్ గుప్తా, కురిసెట్టి నాగబాబు నాయుడు, శీమకుర్తి జితేంద్ర, పోలేపల్లి రామారావు, సత్యనారాయణ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి

- **తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి .**



**ములకలపల్లి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి :** ఆశ వర్కర్లకు జులై నెల పారితోషకాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి , సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మంగళవారం మండల కేంద్రంలో మంగపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల వైద్యాధికారి కళ్యాణ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు జూలై నెలలో ఇచ్చే పారితోషికాన్ని ప్రభుత్వం ఆపడంతో ఆశా వర్కర్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనం 18 వేల రూపాయలు, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలుగా నిర్ణయించాలని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లెప్రసి సర్వే పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ట్రైనింగ్ తీసుకున్న ఆశలకు డైరెక్ట్ గా ప్రమోషన్లు కల్పించాలన్నారు. గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించి, ఇన్సూరెన్స్ 50 లక్షలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నల్లి సుజాత, మండల నాయకురాలు కొర్రీ పద్మ, అన్నవరపు శైలజ, కుంజా కుమారి, కోడిమే ఇందిరా, మాలోత్ మాణిక్యమ్మ, తాటి దుర్గా, జ్యోతి,లలిత,మీనా, కళ్యాణి, నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫొటో గ్రాఫి దినోత్సవం

**ములకలపల్లి,ఆగస్టు 19, ప్రజాజ్యోతి :** మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ని అఖిల్ స్టూడియో నందు 186వ ప్రపంచ ఫొటో గ్రాఫి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పాయం నరసింహరావు, కార్యదర్శిగా కసబోయిన సతీష్, కోశాధికారిగా శ్రీరాముల జగదీశ్వరచారి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర చారి, మడివి రాంబాబు, రాము, సత్తిబాబు, శేఖర్, ప్రేమ్, అరుణ్, అర్జున్, రవి, విజేయంద్రగుప్తా, శివ తదితరులు పాల్గొన్నారు

# కలుపు మందు తాగిన యువతి

- **చికిత్స పొందుతూ యువతి మృతి.**



**టేకులపల్లి,ఆగష్టు19,ప్రజాజ్యోతి :** మండలకేంద్రానికి చెందిన గుగులోత్ తుళ్ళిక శ్రీ (20) అనే యువతి కలుపు మందు తాగి ఆత్మహత్య ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం కొత్త తండా (జి) గ్రామం చెందిన గుగులోత్ వీరా మోహన్ కూతురి అయిన గుగులోత్ తుళ్ళిక శ్రీ తో లక్ష్మీదేవపల్లి మండల సీతారాంపురం గ్రామానికి చెందిన బానోత్ బిచ్చ, తండ్రి వాగ్య తో మూడు నెలల క్రితం పెళ్లి సంబంధం కుదుర్చుకున్నట్లు, భద్రాచలం కొత్తగూడెం ఏరియాలకు తిప్పడం జరిగిందని తెలిపారు. అనంతరం పెళ్లి కుమారుడు బిచ్చ కు అమ్మాయి మీద ఇష్టం లేకపోవడంతో వేరే అబ్బాయితో ఫోన్ మాట్లాడుతుందని అబద్ధం మోపడం జరిగిందని వారి తల్లిదండ్రులు తెలిపారన్నారు. బిచ్చా ఫోన్ నుంచి తుళ్ళిక శ్రీ ఫోన్ కు నువ్వంటే నాకిష్టం లేదని, నేను నిన్ను పెళ్లి చేసుకోవడం నాకు ఇష్టం లేదని, నువ్వంటే ఉండు చస్తే చావు అని మెసేజ్ చేయగా ఆ అమ్మాయి మనస్థాపానికి గురై ఈనెల 13న ఇంట్లో ఎవరూ లేని సమయంలో కలుపు మందు త్రాగినట్లు తెలిపారు. యువతిని వైద్య చికిత్స నిమిత్తం కొత్తగూడెం కార్తికేయ హాస్పిటల్ కు తరలించి చికిత్స నిర్వహించి,మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ బంజారాహిల్స్ టిఎక్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని తెలిపారు. అక్కడ మెరుగైన వైద్యం అందిస్తున్న క్రమంలో మంగళవారం ఉదయం సుమారుగా 8:30 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. తుళ్ళిక శ్రీ బాబాయ్ రాజేందర్ టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై అలకుంట రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో తుళ్ళిక శ్రీ పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు..

# మండల స్థాయి పాఠశాల క్రీడల సన్నాహక సమావేశం



**ములకలపల్లి, ఆగస్టు19, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులతో మండల విద్యాశాఖాధికారి జి సత్యనారాయణ మండల స్థాయి పాఠశాలల క్రీడల పోటీల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అండర్ 14, అండర్ 17 బాలబాలికల విభాగంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, తెలిపారు. ఏ హెచ్ ఎస్ కమలాపురం లో ఆగస్టు 25న బాలికలకు, 26న బాలురకు క్రీడల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలం లో ఎంపికచేసిన జట్లను పాల్వంచ జోనల్ స్థాయి పాఠశాలల క్రీడలకు పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, ప్రత్యూష, సురేష్, నిర్మల, ప్రశాంతి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ మధుప్రసాద్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**ములకలపల్లి ,ఆగస్టు 19, ప్రజాజ్యోతి:** బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్ నాయక్ మండల నాయకులతో కలిసి మంగళవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన మధుప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై ను దుశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పూనెం నవీన్ కుమార్, అత్యం మణికంఠ సాయి, బానోతు మల్లేష్, గుడ్ల రాజు, సాయిల శ్రీను, బాదావత్ రవికుమార్, చీకటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి.

**ములకలపల్లి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహన్నీ ధ్వసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య మహాసభల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయకర్త జిల్లా ఛైర్మెన్ బిక్కుమళ్ల సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి పీత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయటం దురదష్టకరమని అన్నారు. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్ముని విగ్రహాన్ని ధ్వంసం చేయటం ప్రజాస్వామ్య విలువలను వ్యతిరేకమని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

